సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


ఆదివారం । 2 । జూన్ । 2024 । పేజీలు : 8




## పోలీసులకు పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలు



2 లో



# నకిలీ విత్తనాలతో రైతన్నలకు శాపం

### అమాయక రైతులే టార్గెట్
### పోలీసులు వార్నింగ్ ఇస్తున్న ఆగని దందా
### రూ.1,26వేల విలువ కలిగిన విత్తన ప్యాకెట్ల పట్టివేత

మహబూబాబాద్ ప్రతినిధి,జూన్1,మేజర్ న్యూస్(సూర్య): ప్రతి ఏడాది నకిలీ విత్తనాలు ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. ప్రతీ వానాకాలంలో నాసిరకం, నకిలీ విత్తనాల బెడద రైతులకు పెను సవాల్గా మారింది. ఫర్టిలైజర్ వ్యాపారుల మాయజాలంతో రైతులు మోసపోతున్నారు. ధనార్జనే ధ్యేయంగా కొందరు ఈ దందాను సాగిస్తుంటే అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వానాకాలం సీజన్కు ముందే గ్రామాల్లో తిష్ఠ వేసి రైతులను నట్టేట ముంచుతున్నారు. అమాయక రైతులే టార్గెట్గా ఈ ముఠాలు చెలరేగిపోతున్నాయి. అనుమతి మిగతా 2లో..

## ప్రాణాలు తీసిన బిర్యానీ బిల్లు

- ఫోన్ పేలో ఒక్క రూపాయి ఎక్కువ కొట్టినందుకు మొదలైన గొడవ
- ఇద్దరి మధ్య చోటు చేసుకున్న వాగ్వివాదం
- తోపులాటలో ఒకరు మృతి
- గొడవకు కారమైన ఒక రూపాయి

2 లో








## తెలంగాణ సాధన కోసం ఉద్యమకారుల అలుపెరుగని పోరాటం

- కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమకారులకు అన్నీ కష్టాలే
- తెలంగాణలో మారని ఉద్యమకారుల, కళాకారుల జీవితాలు

8 లో






# నకిలీ విత్తనాలతో రైతన్నలకు శాపం

మొదటి పేజీ తరువాయి..

లేని విత్తనాలు అన్నదాతలకు అంటగడుతూ అందినకాడికి దండుకుంటున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం అదే రిపీట్ అయింది. పోలీసులు వార్నింగ్ ఇస్తున్న ఆగని దందా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇస్తున్నా ఎక్కడ కూడా నకిలీగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు.మిర్చి, పత్తి విత్తనాలను రైతులు ఎక్కువగా వాడుతుంటారు.మహబూబాబాద్ జిల్లా లో తాండలు,ఏజెన్సీ ప్రాంత వాసులు ఉంటారు వారి టార్గెట్ గానే అనుమతి లేని,నకిలీ విత్తనాలు అమ్మడానికి దళారులు ప్రయత్నిస్తారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. అనుమతి,నకిలీ విత్తనాలు అమ్మితే పిడీ యాక్ట్ నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అనుమతి లేని 120 విత్తన ప్యాకెట్లు పట్టివేత ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు మరియు పోలీసు వారు నిర్వహించిన తనిఖీలలో పర్మిషన్ లేని ఏరియాలో విత్తనాల ప్యాకెట్లు అమ్ముతున్న కేసముద్రం మండలం పెనుగొండ గ్రామ శివారు మర్రి తండాకు చెందినఆగ్రో సీడ్స్ షాపు యజమాని భూక్యనాగు ను పొలిసులు పట్టుకున్నారు. నాగు వద్దనుండి1,26,000/- విలువ కల్గిన 120 విత్తన ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, ఆవ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ దరఖాస్తు ఇవ్వగా భూక్య నాగు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### అయోమయంలో అన్నదాతలు

సీజన్ ముందే విత్తనాల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలుఅయోమయంతో ఆందోళన చెందుతున్నారు. సరిపడా విత్తనాలు అందుతాయి లేదా అని రైతులు సందిగ్ధంలో ఉన్నారు. ఈ సీజన్లో ప్రారంభంలోనే మండలంలో నకిలీ విత్తనాలను అధికారులు పట్టుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ఓవైపు అక్రమార్కులపై జిల్లా కలెక్టర్,ఎస్పీ ల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి నకిలీ పై ఉక్కుపాదం మోపుతున్నా మరోవైపు అనుమతిలేని విక్రయాలు విస్తుగొలుపుతున్నాయి. మరింత అప్రమత్తం కాకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని గత అనుభవాలు హెచ్చరిస్తున్నాయి.

# ప్రాణాలు తీసిన బిర్యానీ బిల్లు

### ఫోన్ పేలో ఒక్క రూపాయి ఎక్కువ

### కొట్టినందుకు మొదలైన గొడవ

### ఇద్దరి మధ్య చోటు చేసుకున్న వాగ్వివాదం

### తోపులాటలో ఒకరు మృతి

### గొడవకు కారమైన ఒక రూపాయి

వరంగల్ సూర్య క్రైమ్ , జూన్ 01, మేజర్ న్యూస్ : ఒక్క రూపాయి విషయంలో ఇద్దరు మిత్రుల మధ్య చెలరేగిన చిల్లర ఘర్షణ, ఓ వ్యక్తి నిండు ప్రాణాలను బలి తీసుకుంది. క్షణికావేశంలో మాటామాట పెరిగి తోపులాటకు దారి తీసింది. దీంతో ఓ వ్యక్తి కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద సంఘటన వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్లో చోటు చేసుకుంది. ప్రేమ్ సాగర్ అనే వ్యక్తి ఆటో నడుపుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో ప్రేమ్ సాగర్ అతని మిత్రుడు అరవింద్ తో కలసి శుక్రవారం రాత్రి గాంధీనగర్ లోని ఓ బిర్యానీ పాయింట్ వద్దకు బిర్యాని కోసం వచ్చారు. ఇద్దరు మిత్రుల బిర్యానీ తిన్న తరువాత ప్రేమ్ సాగర్ 59 రూపాయలకు బదులు 60 రూపాయలు ఫోన్ పే ద్వారా బిల్లు చెల్లించడంతో ఒక్క రూపాయి ఎక్కువ కొట్టేఅంత గొప్పోడివా అంటూ అరవింద్ ఎగతాళి చేశాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాట పెరిగి వాగ్వివాదానికి దారి తీసింది. క్షణికావేశంలో ఇద్దరు పిడుగులు గుద్దుకున్నారు. తోపులాటలో అరవింద్ , ప్రేమ్ సాగర్ ని బలంగా నెట్టి వేయడంతో కిందపడి పక్కనే ఉన్న రాయికి తల తగిలి తీవ్రగాయాలయ్యాయి.. స్థానికులు వెంటనే అతన్ని గమనించి ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదు. చిన్న మెదడు చిట్లి ప్రేమ్ సాగర్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డెడ్ బాడీని ఎంజీఎం మార్చురీకి తరలించారు.

### ఒక్క రూపాయి ఇంతటి వివాదానికి కారణమైంది....

క్షణికావేశం నిండు ప్రాణాలు బలి తీసుకుంది. అహంకారంతో ప్రాణాలు మింగేసిన యువకుడు అరవింద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీసులకు పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలు




హనుమకొండ, జూన్ 0 1, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డి మందును విక్రయిస్తున్న మరో నిందితుడితో కలిపి టాస్క్ఫోర్స్, సంగెం పోలీసులు సంయుక్తంగా కల్సి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ రెండు సంఘటనల్లో పోలీసులు సుమారు పది లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు , రెండు సెల్ఫోన్లు, లక్ష పది వేల రూపాయల విలువ గల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ సంగెం మండలం గాంధీ నగర్ కు చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్రావు తనకు వరసకు మామా ఆయిన సూర్యపేట జిల్లా తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నగామల్లేశ్వర్ రావుతో కలిసి అంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ప్రస్తుతం పరారీలో ఉన్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన కోడూరి శ్రీనివాస్ రావు తమ మామతో కల్సి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసారు. నిందితులు కోనుగోలు చేసిన విత్తనాలు గ్లయ్ఫోసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి ఉండడంతో పాటు పత్తి దిగుబడి అధికమని, ఎక్కువమార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిందితుడు శ్రీనివాస్రావు తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తుండగా పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టాస్క్ఫోర్స్,సంగెం పోలీసులు సంయుక్తంగా కల్సి దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా ఉన్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకోని నిందితుడు శ్రీనివాస్రావు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. మరో సంఘటనలో సంగెం మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ ప్రభుత్వం పూర్తిగా నిషేధించిన గడ్డి మందు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంటిలో తనీఖీ చేయగా 72లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సిపి పేర్కొన్నారు.




### నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్

అన్నదాతను నమ్మించి నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం వస్తే తక్షణమే 8712685070 వాట్సప్ నంబర్కు సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. రెండు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్.ఐలు నిస్సార్పాషా, శరత్కుమార్, సంగెం ఎస్.ఐ నరేష్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, మండల వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్ఫోర్స్ సిబ్బంది ఏ.ఎస్.ఐ ఉప్పలయ్య, హెడ్కానిస్టేబుళ్ళు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేష్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివస్, నాగరాజు ఇతర వ్యవసాయధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు స్థల పరిశీలన

చిట్యాల, జూన్ 1 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక గ్రామంలో నువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శనివారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు స్థల పరిశీలన చేశారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిర్మాణ స్థలంలో రోడ్డు నిర్మాణం నీటి వసతి కోసం ఐదు బోరులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో పిచ్చి మొక్కలను బండరాలను చదును చేస్తున్నట్లు చెప్పారు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం కావాల్సిన






సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు సంజీవరావు చెప్పారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం వలన జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని ఫ్యాక్టరీ నిర్మాణం త్వరలో పూర్తి కావస్తుందని ఆసక్తి గల రైతులు ఆయిల్ ఫాం సాగు పంటను సాగు చేయాలని ఆయన సూచించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ వలన జిల్లాలోని ప్రజలకు రైతులకు నిరుద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగాను ఉపాధి పరమైన అవకాశాలు నెలకొల్ప పడతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉద్యాన శాఖ అధికారి సువెన్ ఆయిల్ ఫామ్ నర్సరీ ఇంచార్జి గవాస్కర్, సిబ్బంది అరవింద్ తదితరులు ఉన్నారు.

# పంచముఖిలో వైభవంగా హనుమాన్ జన్మోత్సవం

**మాల విరమణ కోసం పోటెత్తిన హనుమాన్ దీక్షాపరులు**

**41రోజుల కఠోర దీక్షలు నేటితో పూర్తి**

**జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో**

**మార్మోగిన హనుమాన్ ఆలయాలు**



గీసుగొండ జూన్1 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలోని కొనాయమాకుల గ్రామం వద్ద ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జన్మోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా మాట్లాడుతూ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా హనుమాన్ దీక్షాపరులు మాలవిరామణ కోసం అర్ధరాత్రి నుండి పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారని తెలిపారు.ఉదయం నుండే స్వామివారికి పలు రకాల అభిషేకాలు,సేవలు,అర్చనలు జరిగాయని అన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపుడి అయ్యప్ప శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు మాలవిరమణలు, ఇరుముడి నిర్వహించామని అన్నారు.ఆలయప్రాంగణంలో మహాఅన్నదానం ఏర్పాటు చేసామని,ఆలయానికి వచ్చే హనుమాన్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.





# ప్రతిమ రిలీఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



గీసుగొండ జూన్1మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొనాయ మాకుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ హన్మకొండ వారి సౌజన్యంతో గ్రామ ప్రజలకు బీపీ,షుగర్,గుండె జబ్బులు, కంటికి సంబంధించిన వ్యాదులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. కార్యక్రమంలో ృట.అబ్దుల్ సమద్(పిజీషియన్) మేనేజర్ గోపి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

**స్థానిక ఎస్ఐ రఘుపతి ... రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ**



ఖానాపూర్ జూన్ 1,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ ఎస్ఐ రఘుపతి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఖానాపూర్ మండల కేంద్రంలోని పలు షాపులను నకిలీ విత్తనాల దృష్ట్యా తనిఖీ చేసినారు.మండలము మొత్తంలో ప్రస్తుతం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, ఖానాపూర్లో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు 265 సంచులు 80 క్వింటాళ్ల,జీలుగ మినహా ఇంకా ఎక్కడ విత్తనాలు రాలేదని తెలిపినారు. అలాగే షాపుల్లో విత్తన డీలర్లు కేవలం ప్రభుత్వ అనుమతి ఉన్నటువంటి విత్తనాలు మాత్రమే రైతులకు, విధిగా బిల్లు ఇస్తూ గరిష్ట అమ్మకపు ధరను మించకుండా మాత్రమే అమ్మాలని సూచించినారు. సీలు ఉన్నటువంటి విత్తన సంచిలను మాత్రమే రైతులకు విక్రయించాలని,



లూజు సంచులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని తెలిపినారు.విత్తన చట్ట నిబంధనలకు లోబడి మాత్రమే రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని ,లేకపోతే విత్తన చట్టమును అనుసరించి తగిన చర్యలు తప్పవని హెచ్చరించినారు.రైతులు ఎవరికైనా విత్తన నాణ్యత పైన సందేహ నివృత్తి కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రఘుపతి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ సారయ్య రెవెన్యూ శాఖ ఉద్యోగి ఐలేష్, పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టుల సమాచారం ఇవ్వండి

## జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 01 మేజర్ న్యూస్:జిల్లా ప్రజలు నిర్భయంగా మావోయిస్టుల ఆచూకీ సంభందిత సమాచారం, పోలీసులకు తెలపాలని, మావోయిస్టుల సమాచారమిచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి ఎస్పి 10 మంది మావోయిస్టుల ఫోటోలతో ఉన్న వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ 10 మంది మావోయిస్టులపై 65 లక్షల నగదు రివార్డు ఉందిఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలు మావోయిస్టులకు సహకరించవద్దని, పోస్టర్లలో ఉన్నవారి గురించి తెలిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, గోదావరి పరివాహక ప్రాంతంలో నిఘా పెంచామని, జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర పోలీసులతో సమన్వయంతో పని చేస్తున్నామని, ఏదో ఒక ఘటన చేసి మావోలు తమ ఉనికి చాటు కోవాలనే ప్రయత్నంలో ఉన్నట్టు తమకు సమాచారం ఉందని, అటవీ గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు భయపడవద్దని, గ్రామాలకు వస్తే వారి సమాచారం ఎస్పి భూపాలపల్లి 87126 58100, భూపాలపల్లి డిఎస్పీ, 87126 58103, కాటారం డిఎస్పీ 87126 58104 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, లేదా డయల్ 100 కు తెలపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పి తెలిపారు. మావోలను ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు శాఖ, సాయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయని ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి, జన జీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నారాయణ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్ ఐ లు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

వెంకటాపురం నూగూరు జూన్ 1 మేజర్ న్యూస్ సూర్య: చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, వెంకటాపురంలోని భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ వారికి 30 యూనిట్స్ రక్తం గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనత వ్యాధి గల పిల్లల కొరకు అత్యవసర రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటాపురం డిప్యూటీ తాసిల్దార్ మహేందర్,ఏఈ సునీల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది రక్తదానం చేయడం జరిగిందిఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ఆకుల కిషోర్ గోపి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకుల కిషోర్ ,గోపి ,గుండమల్ల మధు,చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్,రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ ఆది మెడికల్ సిబ్బండి తదితరులు పాల్గొన్నారు.





## అశోక్ నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు

**-సంఘము అధ్యక్షులు కొదాటి దేవేందర్ రావు**

**-హనుమాన్ పరపతి సంఘం ఆధ్వర్యంలో**

**అన్నదానం కార్యక్రమం**



ఖానాపూర్ జూన్ 1,మేజర్ సూర్య న్యూస్ : అశోక్ నగర్లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభంగా జరిగాయి. ముందు అంజన్న కు ఘనంగా పూజలు నిర్వహించి, అనంతరం అశోక్ నగర్లో హనుమాన్ పరపతి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించి పండ్లు,స్వీట్స్ పంచి ప్రసాదం పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘము అధ్యక్షులు కొదాటి దేవేందర్ రావు హనుమాన్ స్వాములు, వి వెంకన్న, భరత్,పి నిరంజన్, హనుమాన్ పరపతి సంఘము సభ్యులు, మరియు కోదండ రామాలయం చైర్మన్ జినుకాల సురేష్, గ్రామ పెద్దలు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతి సందర్భంగా**

## పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



చెన్నారావుపేట జూన్ 1 (సూర్య మేజర్ న్యూస్): హనుమాన్ జయంతి సందర్భంగాపండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామానికి చెందినములుక కళావతి- అయిలయ్య దంపతులు వారి కుమారుడు రేవంత్ కుమార్ లు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, ఈగ సత్యనారాయణ, వెంగళ రవీందర్, పోలెపల్లి బిక్షపతి, నాంపల్లి చంద్రయ్య, కల్వచర్ల సదానందం, మంకు ప్రదీప్ రెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, కందగట్ల సాంబయ్య, భూషబోయిన రాజేష్, భూక్య కిషన్ నాయక్, అరుణ్, మండల మల్లయ్య, కేతిరి సమ్మిరెడ్డి, మంజుల, విజయ, రామక్క, కవిత, భజన బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో**

## ఘనంగా జయంతి వేడుకలు

**స్వామివారికి ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర**

**మహా అన్నదానం భారీగా తరలివచ్చిన భక్తులు**



గణపురం జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు కట్టపైన కొలువైన దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయగా గణపురం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు బోనాల రాజమౌళి ఉమా రాణి దంపతులు ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.





## దడ పుట్టిస్తున్న కూరగాయల ధర

వెంకటాపురం నూగూరు జూన్ 1 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలంలో వారం రోజుల వ్యవవధిలోనే ఒక్క సారిగా కూరగాయల ధరలు భగ్గుమంటుండడంతో సామాన్యప్రజలు లబోదిబోమంటున్నారు. దీంతో సామాన్య జనం ఏ కొనాలో, ఏం తినాలో తెలియడం లేదని వాపోతున్నారు. మొన్నటివరకు కిలో టమాల రూ.20ఉండగా ఇప్పుడు రూ.50కి చేరింది. అలాగే పచ్చిమిర్చి రూ.120, కారకకాయ రూ. 100, దొండకాయ రూ.80, గోరు చిక్కుడు రూ.80, బీరకాయ రూ.100, వంకాయ రూ.80కి చేర డంతో మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇప్పటికే సన్న బియ్యం, పప్పుల ధరలు ఆకాశాన్నండంతో పాటు కూరగాయల ధరలు పోటీ పడి పెరగడంతో పేద ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో కూరగాయల దిగుబడి అమాంతం తగ్గిపోయింది. కూర గాయల సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందకదిగుబడి రావడంలేదని రైతులు పేర్కొంటున్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడం రావాణా ఖర్చులు విపరీతంగా పెరిగిన కారణంగా ధరలు పెరిగాయని వ్యాపారులంటున్నారు.

## ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ స్వాములు



చెన్నారావుపేట జూన్ 01 (సూర్య మేజర్ న్యూస్): ఇరుముడితో మండలం లోని పాపయ్యపేట గ్రామంలో హనుమాన్ స్వాములు మాల విరమణ చేయడానికి పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు. మాలధారణ చేసిన హనుమాన్ భక్తులు శనివారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ నగర సంకీర్తన నిర్వహించి భజనలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకొని భద్రాచలం, విజయవాడ, కొండగట్టు, గీసుకొండ, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు మేడి సంతోష్, కోటగిరి నారాయణ, గండు రాజు, బండి రమేష్, గడ్డం రాజు, మామిడాల రమేష్, భూక్య రవి, బోడ బాలు, నరసింహ, వీరాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం



వెంకటాపురం నూగూరు జూన్ 1 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలంవి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని చోక్కల గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద పూజలు స్వామి వారికి పాలాభిషేకాలు పట్టువస్త్రాలు ధరించి పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం వీరాంజనేయ స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులందరికీ పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం సర్పంచ్ పూనేం శ్రీదేవి , వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు దామోదర్, పోతురాజు, మల్లికార్జున్ , నాగేంద్రబాబు, రమేష్ , సారయ్య , సతీష్, రాము, కళ్యాణ్, రవిచంద్రమూర్తి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి , వెంకటేష్, కిట్టు, నరసింహారావు, తదితర భక్తులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలను అరికట్టాలి

### అధిక ఫీజులు దండుకుంటున్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు



భూపాలపల్లి రూరల్ జూన్ 01,మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలకు వేలకు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు వెహికల్ ఫీజు ,ఎగ్జామ్ ఫీజులని తదితర ఫీజులు అంటూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగినట్టుగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో విద్యాసంస్థల ప్రచారాలు చేసుకుంటూ తమ స్కూల్లో జాయిన్ అయితే డిస్కౌంట్ ఇస్తామని అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తీరా స్కూల్లో అడ్మిషన్ తీసుకున్నాక పాఠశాలలో ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా అడ్డగోలు వసూళ్లకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. బస్ ట్రాన్స్పోర్టేషన్ చార్జెస్ అతివసూలు చేస్తున్నారని విద్య సంస్థల ద్వారా నడుపుతున్నటువంటి బస్సులకు ఎలాంటి ఫిట్నెస్ లేకపోవడం వల్ల భవిష్యత్తులో బస్సు యాక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. లైసెన్స్ లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నారని, అనుమతి లేని బుక్ సెంటర్లో ప్రారంభించి బుక్స్, స్కూల్ యూనిఫామ్లు అడ్డగోలు ధరలో అమ్ముతున్నారని ఆరోపించారు. మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలని మూసివేసే విధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కుమ్మరి రాజు హెచ్చరించారు.



## ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, జూన్ 01,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రిజర్వాయర్ కట్టపై గల హనుమాన్ గుడిలో శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామికి ప్రాత:కాల పూజలతో పాటు పాలాభిషేకం, గజమాల అలంకరణ,తీర్థ ప్రసాదాల వితరణ,స్వామివారి జెండా ఎత్తుట కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు పురవీధుల్లో హనుమాన్ శోభయాత్ర ఘనంగా జరిపారు.ఈ ఉత్సవాల్లో స్థానిక సీఐ ముస్క రాజు,ఎస్సై వినయ్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహన్నదాన కార్యక్రమాన్ని సీఐ, ఎస్సైలు ప్రారంభించారు. జయంతి వేడుకలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల నరేందర్ రెడ్డి,కానిస్టేబుల్ కుమార్, బంగ్లా శ్రీనివాస్, గోనెల ఎల్లయ్య, కొలిపాక ఐలోని, గోనెల రాజేందర్, పెసరు సారయ్య,ముగ్ధంపురం కిషోర్, ఇల్లందుల ప్రసాద్,గోనెల అనిల్,గోనెల రమేష్, గుర్రపు అరవింద్, శివకృష్ణ, పొన్నం రాజయ్య, ముప్పిడి లింగం, ముప్పుడి పాండురాజు, గోనెల సాంబరాజు, అల్లాడి సాంబరాజు,హోటల్ లింగం,భక్తులు పాల్గొన్నారు.



## విత్తన షాపులలో కొనసాగిన తనిఖీలు



నెక్కొండ, జూన్ 01, మేజర్ న్యూస్: నకిలీ విత్తనాలను మార్కెట్లో నియంత్రించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందుబాటులో ఉంచేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో శనివారం నెక్కొండ మండలంలోని విత్తన షాపులలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. విత్తన టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు వ్యవసాయాధికారి నాగరాజు ,ఎస్సై మహేందర్ ,డిప్యూటీ తహసి ల్దార్ రవితో కూడిన బృందం సంయుక్తంగా దుకాణాలు సందర్శించి రికార్డులు పరిశీలించారు. వానాకాలం సీజన్లో రైతులకు అమ్మేందుకు సిద్ధంగా ఉన్న విత్తన ప్యాకెట్లు ,వాటి నాణ్యత ధృవపత్రాలు ,ధరలు, నిల్వలు పరిశీలించి షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రెండు మూడు కంపెనీలకు సంబంధించిన బ్రాండెడ్ విత్తనాల కోసమే ఆరాట పడవద్దన్నారు. దాదాపుగా నాణ్యమైన అన్ని కంపెనీల విత్తనాలు ఇంచుమించు ఒకే రకమైన దిగుబడిని అందిస్తాయన్నారు. పంట దిగుబడి వచ్చి మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించే వరకు విత్తన కొనుగోలు రసీదులు భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఎస్ఐ అనిల్ కుమార్

### పలు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య: జూన్( 1 )హనుమకొండ జిల్లా






అయినవోలు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపుల నందు అయినవోలు మండల ఎస్సై అనిల్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత, ఆధ్వర్యంలో పలు గ్రామాల షాపుల నందు తనిఖీ చేయడం జరిగింది ,తనిఖీలో భాగంగా రైతు వారి కొనుగోలు రిజిస్టర్ స్టాక్ బుక్స్ బిల్ బుక్స్ ను స్టాక్ బోర్డులను తనిఖీ చేయడం జరిగింది ,బోల్ గార్డ్ బీజీ టు




పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని రైతులు అందరూ వచ్చి లైసెన్స్ ఉన్న షాపులు నందు కొనుగోలు చేయాలని అన్నారు, షాపుల నందు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే విత్తనాలు సరఫరా చేస్తున్నారని అని అన్నారు ,ఈ క్రమంలో కంపెనీ ఇన్వైస్లి బిల్స్ను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





నెక్కొండ , జూన్ 01, మేజర్ న్యూస్ : నెక్కొండలో హనుమత్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కొలువుదీరిన హనుమాన్ ఉత్సవమూర్తి మూలవి రాట్టులకు ఆలయ అర్చకులు బివి యన్ శాస్త్రి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చెందిన అభిషేకం ఆకు పూజ అష్టోత్తర శతనామార్చన జరిపారు. కోరిన కోరికలు నెరవేర్చాలని స్వామికి భక్తులు వడ మాలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమల పాకులపై శ్రీరామ అనే నామజపం తో మంత్రాక్షరాలను లిఖించి భక్తులు స్వామిని అలంకరించారు. శ్రీరామ జయరామ జయ జయ రామ, శ్రీ హనుమ జయ హనుమా జయ జయ హనుమా, జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. వేద జ్యోతిశ పండితులు శ్రావన్ శాస్త్రి, శేష పవన్ కుమారాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీరామలింగేశ్వర సేవా సమితి బాధ్యులు సామూహిక హనుమాన్ చాలీసా, ఆంజనేయ దండకం ద్వాదశనామ స్తోత్ర పారాయణం చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కిషన్, బొల్లం శివ, సుమలత ,మానస ,యాదలక్ష్మి ,స్వర్ణలత,రాములు,నిర్మల ,రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే వాగు దగ్గర ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ మాలదారులు సంపత్ రావు, ప్రభాకర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి తదితరులు ఇరుముడి దర్శించి గీసుకొండకు తరలి వెళ్లారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తులు



వెంకటాపురం నూగూరు జూన్ 1 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయ స్వామివారి ఆలయంలో మడుగూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆలయన అర్చకులు చిన్న మూర్తి ఉదయం నాలుగు గంటలకు సుప్రభాతం, 4.30 గంటలకు సంకల్పం, అభిషేకం, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ, 5.30 గంటలకు అభిషేక పూజ, ఉదయం ఎనిమిది గంటలకు శ్రీవారి జెండా ఎత్తుట, 9.30 గంటలకు ఉత్సవ మూర్తులకు అభిషేకం అనంతరం నిత్యహవనం, పూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీగా భక్తులు తరలివచ్చారు అంజన్న భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుధనపనేని వెంకటేశ్వర్లు, కొమ్మనాపల్లి వెంకటేశ్వర్లు, మడుగూరి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## గుడుంబా స్థావారాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు

**ప్రోహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ డివిజన్**

**అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు**

**అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు మురళీధర్, శ్రీనివాస్ రెడ్డి**

**సిఐలు రమేష్ చందర్ నరేష్ రెడ్డి**

ఖానాపూర్ జూన్ 1,మేజర్ సూర్య న్యూస్: ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో ఖానాపూర్ మండలంలోని నాజీ తండా, బోటిమీది తండాలలో ఎక్సైజ్ మరియు పోలీసు సిబ్బంది కలసి దాడులు నిర్వహించడా జరిగింది. ఈ దాడులలో 35 లీటర్ల నాటు సారా,100 కేజీల బెల్లం,5 కేజీల పటిక స్వాధీనం చేసుకొని 2000 లీటర్ల బెల్లం చెక్కెర పానకాన్ని ధ్వంసంచేయడం జరిగింది.





మొత్తం 9 కేసులు నమోదు చేసి 5 గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. తర్వాత నాటుసారా వల్ల కలిగే అనర్థాల గురించి , నాటు సారా నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్షల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ దాడులలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు మురళీధర్, శ్రీనివాస్ రెడ్డి,సిఐ లు రమేష్ చందర్, నరేష్ రెడ్డి, ఎస్ఐ లు రాజన్న, శిరీష మరియు స్థానిక ఎస్ఐ రఘుపతి సిబ్బంది పాల్గొన్నారు.

### నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఇందులో భాగంగా నాటు సారా తయారు చేసే గ్రామాలకు గుర్తించి పోలీసు మరియు ఇతర శాఖల ను భాగస్వామ్యం చేసుకుంటూ విస్తృత దాడులు నిర్వహించడం జరుగుతుంది. తరచుగా నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుంది. నాటు సారా తయారు చేసిన,రవాణా చేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రోహిబిషన్ ఎక్సైజ్ , వరంగల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు తెలిపారు.

# సకాలంలో మరమ్మత్తులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

మహాదేవపూర్ జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య :ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎంపిడిఓతో కలిసి మహాదేవపూర్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనుల పురోగతి ని పరిశీలించారు. ఎల్కేశ్వరం గ్రామంలోని ఎంపిపియస్ పాఠశాలలో , మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన మరమ్మతులను, బొమ్మాపూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ యస్ పాఠశాలలో , మదేవపూర్ కెజిబివి పాఠశాలలో పనులను తనిఖీ చేశారు. కెజిబివిల్లో బాలికల రక్షణ కోసం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం ఆగష్టు 15 వరకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో





చేపట్టిన పనులను జూన్ 20 వ తేదీ వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ లేని పాఠశాలలు ఉండొద్దని అన్నారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విఓలను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచడంతో





పాటు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం మహాదేవపూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిని పనులు పూర్తిచేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివోలతో సమీక్ష నిర్వహించారు. మహాదేవపూర్ మండలంలో మొత్తం 26 ప్రభుత్వ పాఠశాలల్లో 3 జడ్పి హెచ్ యస్, ఒక కేజిబివి ఉండగా 26 పాఠశాలల్లో ఒక కోటి నాలుగు లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఆగస్టు15 వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపొందేలా పాఠశాలలను తయారు చేయాలని అన్నారు. అంతకుముందు రెండు పాఠశాలల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూలు యూనిఫామ్స్ ధరించి చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, డిఈఓ రాంకుమార్, తహసిల్దార్ ప్రహ్లాద్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డిఈ సాయిలు, ఏఈ రవీందర్ పాఠశాలల హెడ్ మాస్టర్లు,విఓలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు అండగా ఉంటా



### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, జూన్ 01, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ఆధ్వర్యంలో స్పోరట్స్ మీట్ 2024 పోస్టర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర






మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి పదవులు ఉన్న లేకున్నా జర్నలిస్టులతో స్నేహ పూర్వకంగా ఉంటున్నట్లు తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిత్యం ఉరుకులు , పరుగులతో వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపు అని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు బీఆర్ లెనిన్, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

### మలక పేట భక్తాంజనేయ స్వామి ఆలయంలో

# హనుమాన్ జయంతి వేడుకలు



పరకాల రూరల్ జూన్ 1 మేజర్ న్యూస్: పరకాల మండలం మలకపేట గ్రామ శివారులో ప్రసిద్ధ శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న శ్రీ భక్తాంజనేయ దేవాలయంలో శనివారం ఆలయ పూజారుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారులు తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతున్నది. హనుమాన్ మాలాధారణ ధరించిన భక్తుల రాకతో ఆలయమంతా రామనామ స్మరణతో మార్మోగింది. హనుమాన్ భక్తులు మాలాధారణ ధరించిన స్వాములు భక్తాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ మాల ఇరుముడి చేసుకోవడం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ పూజారులు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో భక్తుల రాకతో ఆలయమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు హనుమాన్ మాలాధారణ ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన కోసం ఉద్యమకారుల అలుపెరుగని పోరాటం

**కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమకారులకు అన్నీ కష్టాలే**

**తెలంగాణలో మారని ఉద్యమకారుల, కళాకారుల జీవితాలు**

**మణుగూరు ఘటనలో నేటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులు**

**ఉద్యమకారులను విస్మరించిన నాటి ప్రభుత్వం**

**నేటి ప్రభుత్వమైనా నాటి ఉద్యమకారులను ఆదుకుంటుందా మరీ**

**ఘనంగా దశాబ్ది వేడుకలకు ప్రభుత్వ సన్నాహం**



కేసముద్రం, జూన్ 1, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి,కొట్లాడి, ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమకారుల జీవితం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. మణుగూరు ఘటనలో ఉద్యమకారులు నేటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కళాకారులు, ఉద్యమకారులను నాటి ప్రభుత్వం విస్మరించిందని వాపోతున్నారు.తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను తమ ఆట, పాటలతో కాళ్ళకు గజ్జెలు కట్టుకొని ప్రజలను చైతన్య పరిచిన కళాకారులు ఇప్పుడు యెంతో దుర్భర జీవితాన్ని గడుపుచు న్నారని ఉద్యమ కారులు తరాల సంపత్, దార్ల రామ్మూర్తి, చిట్యాల వీరన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాడు ఉద్యమ సమయం లో రాస్తా రోకో లు, వంటా వార్పు, రైలు రోకో లతో ఉద్యమాన్ని తీవ్రతరం చేసిన ఉద్యమ కారులను కూడా ఎవరూ ఆదుకోలేని పరిస్థితి ఉంది, తెలంగాణ వస్తే తమ బ్రతుకులు బాగుపడతయని చూసిన నాటి యువత కు దశాబ్ద కాలంగా చుక్కెదురు అయ్యింది. నాటి మణుగూరు ఘటన, గోల్కొండ ఘటనలు జరిగి సుమారు 13 సంవత్సర అయినా కానీ ఆ కేసు లను ఎదుర్కొంటున్న వారి పరిస్థితి మరీ దయనీయంగా మారిందని నాటి ఉద్యమ కారులు బట్టు శ్రీనివాస్, వేల్పుల రేవంత్, కొంతం సూర్యనారాయణ, శివారపు శ్రీధర్, ఠాగూర్ సతీష్, నర్సింగ్ యాదగిరి, చిలుకూరి కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పటి ప్రభుత్వం నాటి ఉద్యమ కారులను విస్మరించి భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. కొన్ని చోట్ల ఉద్యమ కారులకు రూ.5 లక్షలు ఇచ్చి ప్రోత్సహించారు కానీ కేసముద్రం మండలంలోని ఉద్యమకారులను విస్మరించడం శోచనీయం. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాటి ఉద్యమ కారులను ఆదుకోవాలని,ఉద్యమ కారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.మరి నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైన నాటి కళాకారులు, ఉద్యమకారులను ఆదుకొని,అండగా నిలిచి వారి జీవితాలలో వెలుగులు నింపుతుందా..? లేదా..? అనేది వేచి చూడాల్సిందే మరీ.

## అవతరణ వేళ...ఆంక్షల గోల

నెక్కొండ,జూన్ 01,మేజర్ న్యూస్ :తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ,విద్యాసంస్థల్లో ఉదయం 9.30 గంటల లోపు జాతీయ పతాకావిష్కరణ చేయాలని, ఈ కార్యక్రమాల నిర్వహణలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సంగతిని గుర్తెరిగి ప్రణాళిక రూపొందించుకోవాలని సంబంధిత యంత్రాంగానికి ఆదేశాలు అందాయి. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలో నిర్వహించే కార్యక్రమాలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను పాఠశాలకు పిలవ కూడదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ నాయకులను, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకూడదనీ , కొత్తగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటే ఆహ్వానించాలని సూచించారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొనాలనీ, ర్యాలీలు గాని, ప్రసంగాలు కానీ చేయకూడదనీ,కేవలం తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు మాత్రమే తెలియజేయాలనీ ,ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని గుర్తుచుకోవాలనీ సంబంధిత బాధ్యులకు ఆయా శాఖల ఉన్నతాధికారుల నుంచి వాట్సాప్ సందేశాల్లో సూచించారు. అవతరణ వేడుకలు వివాదాస్పదం కాకూడదనే ముందస్తు చర్యలోనే వాట్సాప్ లో ఈ సందేశాలు వైరల్ అవుతున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

కేసముద్రం,జూన్ 1,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద చేస్తున్న ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి శనివారం పరిశీలించారు. అనంతరం అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని నేడు ఉదయం 9.00 గంటలకు అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు,కార్యకర్తలు, మండల నాయకులు,జిల్లా నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాళ్లు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అయూబ్ ఖాన్ తో పాటు షేక్ ముజ్జు, బాదావత్ సుమన్, బోడ విక్కి, మంద బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సం..లు నిండిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలి

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల రూరల్ జూన్ 1 మేజర్ న్యూస్: గ్రామాలలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరేలా గ్రామాలలో ఉన్న మహిళా సంఘ అధ్యక్షులు మరియు అంగన్వాడీ టీచర్స్ చర్యలు చేపట్టాలని పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం పరకాల మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు. తహసిల్దార్ ఏవి భాస్కర్. ఎస్త్సై రమేష్. ఏపీఎం క్రాంతి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మరుగుదొడ్లు, మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా మైనర్ రిపేర్ చేసి పేయింటింగ్ తో సహ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు ఉదయం టిఫిన్ ఏర్పాటు మధ్యాహ్నం బోజనం, ఏకరూప దుస్తులు , పుస్తకాలు నోటుబుక్కులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. అని ఈ విషయాన్ని తల్లి తండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 3 వ తేదీ నుంచి అన్ని గ్రామాలలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విఓఏలు టీం లాగా వెళ్లి ప్రతి రోజూ సాయంత్రం వరకు రిపోర్ట్ పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విఓఏలు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.